
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 85 | సోమవారం 22 జూన్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-


## కుట్రలు పన్నే పార్టీలున్నాయి..

# అప్రమత్తంగా ఉండాలి

### వివిధ సంఘటనలకు కులం, మతం రంగు పులుముతున్నారు

### అర్జీలను మానవీయ కోణంలో పరిష్కరించాలి.. ఆర్టీజీఎస్ పై సమీక్షలో సీఎం చంద్రబాబు





**(అంకుశం, అమరావతి, జూన్ 22):**

పీజీఆర్ఎస్ సహా ప్రజల నుంచి వచ్చే అర్జీలను మానవీయ కోణంలో పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉద్యోగులు, అధికారులు సాఫ్ట్ స్కిల్స్ అలవరచుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పని తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఉద్యోగులు వినూత్నంగా ఆలోచనలు చేసేలా ప్రోత్సహిస్తాం. పనితీరు ఆధారంగా బాధ్యతలు అప్పగిస్తాం. అర్జీదారుల స్థానంలో ఉండి ఫిర్యాదుల పరిష్కారంపై దష్టి సారించాలి. సమస్య పరిష్కారం కోసం అధికారులు, ఉద్యోగుల వద్దకు వచ్చే పౌరులతో సౌమ్యంగా వ్యవహరించాలి. దీని ద్వారా పాలనపై ప్రజల్లో మంచి భావన కలుగుతుంది. మానవ వనరులను సద్వినియోగం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు ఉద్యోగులు పాలనా పరంగా సామర్థ్యాలను పెంచుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా పని విధానం మార్చుకోవాలి. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తేనే వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోగలుగుతాం. మంత్రులు, అధికారులు, ఉద్యోగులు క్షేత్ర స్థాయి - మిగతా2లో

## రైతులను ఇబ్బంది పెట్టే డీలర్లపై క్రిమినల్ కేసులు

### -- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి

**(అంకుశం, అమరావతి, జూన్ 22):**



ఎరువులు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడితే డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు. ఖరీఫ్--2026 ఎరువుల లభ్యత, పంపిణీపై మంత్రి అచ్చెన్నాయుడు సోమవారం అధికారులు, ఎరువుల కంపెనీ, అసోసియేషన్ సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యూరియా, డీఏపీతో కాంప్లెక్స్ ఎరువుల బలవంతపు విక్రయాలు ఆపాలి. రైతులకు అవసరమైన ఎరువులనే అందించాలి. రాష్ట్రంలో అవసరమైన మేర కన్నా అధిక ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయి. యూరియా సరఫరాలో ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి. కౌలు రైతులు, ఆండ్రాయిడ్ ఫోన్ లేని రైతులకు ఇబ్బందులు రాకూడదు. ఎరువుల బుకింగ్ యాప్ నిర్వహణ సజావుగా ఉండాలి. ఓటీపీ ఆలస్యం, మెసేజ్ లింక్ వేగంగా వచ్చేలా చర్యలు తీసుకుంటాం. నానో యూరియా ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలి. సహజ వ్యవసాయంపై రైతుల్లో ఆసక్తి పెరుగుతోంది. సాధ్యమైనంత మేర రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి. అధిక ఎరువుల వినియోగంపై రైతులు అప్రమత్తంగా ఉండాలి. ఎంఆర్పీ ధరకే యూరియాను విక్రయించాలి. యూరియా పక్కదారి పట్టకుండా ప్రత్యేక విజిలెన్స్ బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## సాయికృష్ణ అదృశ్యం కేసులో

# సీపీని సస్పెండ్ చేయాలి

### సీఐ నాగరాజును అరెస్టు చేయకపోవడం దారుణం

### మాజీ మంత్రి అంబటి రాంబాబు



**(అంకుశం, తాడేపల్లి, జూన్ 22):**

విజయవాడ పోలీసుల చేతిలో చనిపోయిన గాదె సాయికష్ణ కేసులో వాస్తవాలు బయటికి రావాలంటే పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబును సస్పెండ్ చేయాలని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని వైయస్ఆర్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చ్యేశారు. అసలు సాయికష్ణను తీసుకురావాలని టాస్క్ ఫోర్స్ పోలీసులను మార్కాపురం పంపింది ఎవరో తేల్చాలని ఆయన కోరారు. ఈ కేసులో నాగరాజుతో పాటు చాలా మంది పెద్దల పాత్ర ఉందన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విజయవాడలో గాదె సాయికష్ణ లాకప్ డెత్, అలాగే పోలీసుల వేధింపుల వల్ల ఆత్మహత్య - మిగతా2లో

### ఆలయాల ఆస్తుల రక్షణకు

# హైపవర్ కమిటీలు

### గత ప్రభుత్వ '22--ఏ' భూ అక్రమాలపై ప్రక్షాళన

### బాధితులైన రైతులకు విచారణ అనంతరం ఎన్ఓసీ ల జారీ

### మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



**(అంకుశం, అమరావతి, జూన్ 22):**

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే దేవాదాయ ధర్మాదాయ శాఖను సంపూర్ణంగా ప్రక్షాళన చేసి, ఏపీని నూతన ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రకటించారు. గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల అస్తవ్యస్త పాలనలో ఒక్క విభాగానికి కూడా అధిపతి లేకుండా దేవాదాయ శాఖను నిర్వీర్యం చేశారని, లడ్డూ ప్రసాదం కల్తీ, రామతీర్థం, అంతర్వేది రథం దహనం వంటి అపచారాల చీకటి రోజుల నుంచి ఆలయాలను విముక్తం చేసి, భక్తులలో నమ్మకాన్ని, విశ్వాసాన్ని నూటికి నూరు శాతం పెంపొందించామని ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి మీడియా సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి... శాఖాపరమైన రెండేళ్ల సుపరిపాలన ప్రగతి, కోట్ల విలువైన ఆలయ భూముల సంరక్షణ, ఉద్యోగాల భర్తీ, - మిగతా2లో



## రేపు పులివెందులకు

# వైయస్ జగన్

**(అంకుశం, కడప, జూన్ 22):**

మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్.. మంగళవారం పులివెందులకు వెళ్లనున్నారు. ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు పులివెందులలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. మంగళవారం సాయంత్రం పులివెందులకు చేరుకోనున్న వైయస్ జగన్.. క్యాంపు కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో సమావేశం కానున్నారు. అనంతరం ప్రజాదర్బార్ నిర్వహించనున్నారు. అలాగే, 24వ తేదీన వేముల మండలం భూమయ్యగారిపల్లిలోని లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని సందర్శించనున్నారు. ఈ ఆలయ అభివద్ధికి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం కోటిన్నర రూపాయలకు పైగా నిధులు మంజూరు చేసింది. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వైయస్ జగన్ తిరిగి పులివెందుల క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం నుంచి ప్రజాదర్బార్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు, పార్టీ శ్రేణులతో ఆయన మాట్లాడతారు. 25వ తేదీ ఉదయం పులివెందుల నుంచి వైయస్ జగన్ తిరుగు ప్రయాణం కానున్నారు.

# ఉద్ధవ్ థాకరేకు భారీ షాక్..



శివసేన-యూబీటీ అధినేత ఉద్ధవ్ ఠాక్రేకు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఆరుగురు తిరుగుబాటు ఎంపీలు అధికారికంగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలో శివసేనలో చేరారు. దక్షిణ ముంబయిలోని వై.బి.చవాన్ సెంటర్‌లో ఏకనాథ్ శిందే సమక్షంలో వీరు పార్టీ కండువా కప్పుకున్నారు. లోక్‌సభలో శివసేన ఖదీకి మొత్తం తొమ్మిది మంది ఎంపీలు ఉండగా, అందులో ఏకంగా ఆరుగురు పార్టీ మారారు. ఈ పరిణామంతో లోక్‌సభలో శిందే వర్గం శివసేన ఎంపీల బలం 7 నుంచి 13కి పెరిగింది. మూడింట రెండొంతుల మెజారిటీ ఎంపీలు శివసేన-ఖదీని వీడటంతో వీరిపై పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు పడే అవకాశం లేదు.

**ఊహాగానాలకు తెర**

గత కొన్ని రోజులుగా సాగుతున్న రాజకీయ ఉత్కంఠకు, ఊహాగానాలకు తెరదించుతూ, శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) వర్గానికి చెందిన ఆరుగురు ఎంపీలు- సంజయ్ హరిభావూ జాదవ్, సాహెబ్ రాజారామ్ వాక్‌చౌరే, ఓంప్రకాశ్ భూపాల్ సింగ్, నింబాల్కర్, సంజయ్ దినా పాటిల్, సంజయ్ ఉత్తమ్ రావ్ దేశ్‌ముఖ్, నగేశ్ బాపూరావ్ పాటిల్ అస్తికర్ సోమవారం ఏక్‌నాథ్ శిందే వర్గంలో చేరారు. ఈ సందర్భంగా ఏక్‌నాథ్ శిందే విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.

"శివసేన (యూబీటీ)కి చెందిన ఆరుగురు ఎంపీలు ఇవాళ మా పక్షంలో చేరారు. అసలైన శివసేనను కాపాడుకునేందుకు 2022లో జరిగిన రాజకీయ చీలికకు ఇది కొనసాగింపు. ఈ ఎంపీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా, తమ నియోజకవర్గాల అభివృద్ధి కోసమే మా పార్టీలో చేరారు. బాలాసాహెబ్ ఠాక్రే, ఆనంద్? దిఘేల అసలైన శివసేనలోకి ఈ ఆరుగురు కట్టర్ శివసైనిక్ ఎంపీలను మేము స్వాగతిస్తున్నాం. 2022లో బాలాసాహెబ్ శివసేనను రక్షించుకోవడానికి 40 మంది ఎమ్మెల్యేలతో కలిసి మేము తిరుగుబాటు చేశాం. ఇది అదే ఉద్యమానికి చెందిన రెండో దశ. శివసేన సిద్ధాంతాలను, బాలాసాహెబ్? ఆశయాలను కాపాడడమే మా లక్ష్యం. అందుకే ఈ ఎంపీలు అసలైన శివసేనలోకి రావాలని నిర్ణయించుకున్నారు. దీనితో ఆపరేషన్ టైగర్ సక్సెస్ అయ్యింది."

**మా దగ్గర చాలా మంది 'సంజయ్'లు ఉన్నారు!**

ఇదే సమయంలో తిరుగుబాటు ఎంపీలపై విమర్శలు గుప్పిస్తున్న శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్‌పై శిందే తనదైన శైలిలో చమత్కార బాణాలు వదిలారు. "ఈ రోజు ఆరుగురు ఎంపీలు మాతో చేరారు. కాబట్టి ఇప్పుడు మా వద్ద ముగ్గురు 'సంజయ్'లు ఉన్నారు. వీరితోపాటు మా ఎమ్మెల్యే సంజయ్? రాథోడ్? కూడా ఇక్కడే ఉన్నారు. మా వద్ద ఇంత మంది సంజయ్?లు ఉన్నప్పుడు, ఇక వేరే సంజయ్ (రౌత్) గురించి మాట్లాడాల్సిన అవసరం లేదు. నేను ఎవరి గురించి మాట్లాడుతున్నానో మీకు తెలుసు కదా" అని అన్నారు.

**మాకు ప్రజల మద్దతు ఉంది!**

2022లో తాము చేసిన తిరుగుబాటుకు ప్రజల మద్దతు లభించిందని, ప్రస్తుతం శివసేనకు 60 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని ఏక్?నాథ్ శిందే పేర్కొన్నారు. "ఓంరాజే నింబాల్కర్? తన కార్యకర్తలతో చర్చించిన తర్వాత, పెద్ద మనస్సుతో మా వద్దకు వచ్చారు. ప్రజలు ఆయన్ను రీల్ స్టార్ అంటారు. కానీ నా దృష్టిలో ఆయన రియల్ స్టార్?. వీరంతా తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాలేదు. తమ నియోజక వర్గాల బాగు కోసం వచ్చారు. 2022లో మేము తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు అంగీకరించారు. ఆ తర్వాత మేము ప్రజా కోర్టులో(ఎన్నికల్లో)కి వెళ్లినప్పుడు ప్రజలు మమ్మల్ని ఆదరించారు. మేము తిరుగుబాటు చేసినప్పుడు మా వద్ద కేవలం 40 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. కానీ ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో మా బలం 40 నుంచి 60కి పెరిగింది" అని శిందే గుర్తుచేశారు.

**ఆపరేషన్ టైగర్ సక్సెస్?**

2022లో శిందే పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఉద్ధవ్ ఠాక్రే నుంచి విడిపోయి, పార్టీని రెండుగా చీల్చిన సంగతి తెలిసిందే. లోక్?సభలో శివసేన (యూబీటీ)కి 9 మంది ఎంపీలు ఉన్నారు. కానీ గతవారం శివసేన (యూబీటీ) పిలిచిన పార్లమెంటరీ పార్టీ సమావేశానికి కేవలం 3 లోక్?సభ ఎంపీలు మాత్రమే హాజరయ్యారు. దీనితో తిరుగుబాటు చేసిన ఆరుగురు ఎంపీలపై క్రమశిక్షణా చర్యలు చేపట్టినట్లు ఉద్ధవ్ ఠాక్రే వర్గం ప్రకటించింది. ఈ నేపథ్యంలో వారు శిందే వర్గంలో చేరడంతో ఆపరేషన్ టైగర్ సక్సెస్ అయ్యిందని చెప్పవచ్చు.

# బ్రిటన్ రాజకీయాల్లో సంచలనం..

బ్రిటన్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ (63) తన పదవికి, అధికార లేబర్ పార్టీ నాయకత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. సొంత పార్టీ నుంచే పెరిగిన ఒత్తిడి, నాయకత్వంపై అసంతృప్తి నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. డౌనింగ్ స్ట్రీట్‌లోని అధికార నివాసం నుంచి భార్యతో కలిసి బయటకు వచ్చిన స్టార్మర్‌కు మద్దతుదారులు చప్పట్లతో వీడ్కోలు పలికారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన దేశ ప్రయోజనాలనే ఎప్పుడూ ముందుంచానని చెప్పారు. "నేను ప్రేమించే దేశాన్ని ముందు ఉంచడానికే ప్రతి నిర్ణయం తీసుకున్నాను" అని పేర్కొన్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘన విజయం సాధించిన విషయాన్ని స్టార్మర్ గుర్తుచేశారు. తమ ప్రభుత్వం పలు రంగాల్లో పురోగతి సాధించిందని తెలిపారు. ఆర్థిక వృద్ధి, వేతనాల పెరుగుదల, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆరోగ్య సేవల మెరుగుదల,



కార్మికులు-అద్దెదారుల హక్కుల బలోపేతం వంటి అంశాలను ప్రస్తావించారు. రక్షణ వ్యయాన్ని పెంచడం, అక్రమ వలసలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం, చిన్నారుల పేదరికం తగ్గించే కార్యక్రమాలు అమలు చేయడం తమ ప్రభుత్వ ప్రధాన విజయాలని పేర్కొన్నారు. అయితే గత కొన్ని నెలలుగా స్టార్మర్ నాయకత్వంపై విమర్శలు పెరుగుతున్నాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేకపోయారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. పలు విధానాలపై వెనక్కి తగ్గడం, ప్రజాదరణ తగ్గడం కూడా ఆయనపై ఒత్తిడిని పెంచింది. లేబర్ పార్టీకి చెందిన 100 మందికిపైగా ఎంపీలు స్టార్మర్ రాజీనామా చేయాలని లేదా పదవి వీడే గడువును ప్రకటించాలని బహిరంగంగా డిమాండ్ చేసినట్లు సమాచారం. స్టార్మర్ వైదొలగడంతో గత పదేళ్లలో బ్రిటన్‌లో ఏడుగురు ప్రధానులు మారినట్లైంది. తరచూ నాయకత్వ మార్పులు చోటుచేసుకోవడం దేశ రాజకీయాల్లో నెలకొన్న అస్థిరతకు సంకేతంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజా సేవలపై ఒత్తిడి, ఆర్థిక సవాళ్లు, అక్రమ వలసల వంటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనే విమర్శలు బ్రిటన్‌లో పెరుగుతున్నాయి.

## టెక్నాలజీ వినియోగం నుంచి సృష్టికర్తగా..

# డిజిటల్ రంగంలో గ్లోబల్ పవర్‌హౌజ్‌గా భారత్

గడిచిన 12 ఏళ్లలో భారతదేశం ప్రపంచ డిజిటల్ శక్తిగా అవతరించింది. ఒకప్పుడు కేవలం టెక్నాలజీ వినియోగదారుగా ఉన్న దేశం.. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సెమీకండక్టర్లు, క్వాంటం టెక్నాలజీస్, డేటా సెంటర్లు వంటి అత్యాధునిక రంగాల్లో ప్రపంచ స్థాయి పరిష్కారాలను సృష్టించే స్థాయికి ఎదిగింది. బలమైన ప్రభుత్వ విధానాలు, విస్తరిస్తున్న డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం ఈ మార్పునకు దోహదపడ్డాయని సోమవారం విడుదల చేసిన అధికారిక ఫ్యాక్ట్-షీట్ వెల్లడించింది.




**'డిజిటల్ ఇండియా' కార్యక్రమం కీ రోల్**

ఈ భారీ పరివర్తనకు 'డిజిటల్ ఇండియా' కార్యక్రమం కీలక పాత్ర పోషించింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2014లో 25.15 కోట్లుగా ఉన్న ఇంటర్నెట్ కనెక్షన్లు 2026 నాటికి 102 కోట్లకు పైగా పెరిగాయి. ఇదే సమయంలో బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లు 6.1 కోట్ల నుంచి దాదాపు 100 కోట్లకు చేరాయి. దేశవ్యాప్తంగా ఆప్టికల్ ఫైబర్ కవరేజీ 42 లక్షల రూట్ కిలోమీటర్లకు పైగా విస్తరించగా, దాదాపు అన్ని జిల్లాలకు 5+ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అత్యాధునిక టెక్నాలజీల రంగంలోనూ భారత్ తన సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుకుంది. 'నేషనల్ సూపర్ కంప్యూటింగ్ మిషన్' కింద దేశంలోని ప్రముఖ విద్యాసంస్థల్లో 47 పెటాఫ్లాప్‌ల సామర్థ్యంతో 38 సూపర్ కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. వీటిలో దేశీయంగా అభివృద్ధి చేసిన 'పరం రుద్ర' వంటి సిస్టమ్స్ కూడా ఉన్నాయి. అదేవిధంగా రూ.10,300 కోట్ల బడ్జెట్‌తో ప్రారంభించిన 'ఇండియాఏఐ మిషన్' ద్వారా 38,000కు పైగా జీపీయూలతో కూడిన కంప్యూటింగ్ సదుపాయాన్ని నిర్మిస్తున్నారు. 'ఏఐ కోశ్' ప్లాట్‌ఫామ్‌లో ఇప్పటికే 20 రంగాలకు చెందిన 12,000కు పైగా డేటాసెట్లు, 300కు పైగా ఏఐ మోడల్స్ అందుబాటులో ఉన్నాయి.

**మంచి ఫలితాలిస్తోన్న 'సెమికాన్ ఇండియా'**

సెమీకండక్టర్ల తయారీలో స్వావలంబన కోసం రూ.76,000 కోట్లతో ప్రారంభించిన 'సెమికాన్ ఇండియా' కార్యక్రమం మంచి ఫలితాలనిస్తోంది. ఇప్పటివరకు సుమారు రూ.1.64 లక్షల కోట్ల విలువైన 12 ప్రాజెక్టులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వీటిలో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ ఫెసిలిటీ, చిప్ ప్యాకేజింగ్ ప్లాంట్లు ఉన్నాయి. మరోవైపు, క్వాంటం టెక్నాలజీలోనూ భారత్ ముందంజ వేస్తోంది. రూ.6,003.65 కోట్ల కేటాయింపులతో 'నేషనల్ క్వాంటం మిషన్'ను ప్రారంభించి, పలు స్టార్టప్‌లకు మద్దతు ఇస్తోంది. ఇటీవల 1,000 కిలోమీటర్ల దూరానికి సురక్షితమైన క్వాంటం కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ను విజయవంతంగా ప్రదర్శించింది. దేశంలో డేటా సెంటర్ల సామర్థ్యం కూడా వేగంగా పెరుగుతోంది. 2020లో 375 మెగావాట్లుగా ఉన్న సామర్థ్యం, 2025 నాటికి నాలుగు రెట్లు పెరిగి దాదాపు 1,500 మెగావాట్లకు చేరింది. ముంబై, హైదరాబాద్, బెంగళూరు, నోయిడా, జామ్‌నగర్ ప్రధాన హబ్‌లుగా అభివృద్ధి చెందుతున్నాయి. ఇక డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) విషయంలో ఆధార్, యూపీఐ, డిజిలాకర్, కోవిన్ వంటి ప్లాట్‌ఫామ్‌లతో భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోంది. డీపీఐ సహకారం కోసం ఇప్పటికే 23 దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకోగా, సింగపూర్, యూఏఈ, ఫ్రాన్స్, నేపాల్, శ్రీలంక వంటి దేశాల్లో యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చాయి.

**గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 38వ స్థానానికి మెరుగుపడిన ర్యాంకు**

ఈ స్థిరమైన ప్రగతి ఫలితంగా 'గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్'లో భారత్ ర్యాంకు 2015లో 81వ స్థానం నుంచి 2025 నాటికి 38వ స్థానానికి మెరుగుపడింది. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పరిశోధనలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులపై పెడుతున్న పెట్టుబడులతో భవిష్యత్ టెక్నాలజీలకు, ఆవిష్కరణలకు భారత్ విశ్వసనీయమైన గ్లోబల్ హబ్‌గా మారుతోందని ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది.

## కుట్రలు పన్నే పార్టీలున్నాయి..

## అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

పర్యటనలకు ప్రాధాన్యమివ్వాలి. ఏపీకి బలమైన మానవ వనరుల వ్యవస్థ అవసరం. పాలనలో సంస్కరణలపై ఉద్యోగులకు, అధికారులకు శిక్షణ ఇప్పించాం. పాత రోజుల్లో ఫైళ్ల క్లియరెన్స్ అనేది అతి పెద్ద టాస్క్ గా ఉండేది. టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక సులభంగా వాటిని క్లియర్ చేయగలిగే పరిస్థితి ఉంది. వినూత్నంగా ఆలోచన చేయకపోతే వ్యవస్థలు నిర్వీర్యం అవుతాయి."అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో కుట్రలు పన్నే పార్టీలు ఉన్నాయి. ప్రతి అంశాన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. వివిధ సంఘటనలకు కులం, మతం అనే రంగు పులుముతున్నారు. వాటిని వివాదాస్పద అంశాలుగా మార్చేస్తున్నారు. ఫేక్ ప్రచారం చేస్తూ ఉద్యోగులను, అధికారులను బద్నాం చేస్తున్నారు. ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి విషయాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలి. తప్పుడు ప్రచారాలను, విద్వేషాలు పెంచే ఘటనల్ని కంట్రోల్ చేసేలా ఉద్యోగులు, అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలి. తప్పు చేసిన వాడు ఎప్పుడూ తప్పించుకోలేడు. వాహనాల నెంబర్ ప్లేట్ల విషయంలో నిబంధనలను పక్కాగా పాటించాలి. ప్రమాణాల ప్రకారం నెంబర్ ప్లేట్లు అమర్చుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సాయికృష్ణ అదృశ్యం కేసులో సీపీని సస్పెండ్ చేయాలి

-మొదటిపేజీ తరువాయి

చేసుకున్న క్రాంతికుమార్ ఘటనలు కలకలం రేపుతున్నాయి. రక్షించాల్సిన పోలీసు స్టేషన్‌లోనే నేరస్తులుగా ముద్ర వేసి భక్షించే కార్యక్రమం చేయడం చాలా దురదష్టకరం. చిత్రమేమిటంటే.. కొట్టారు, చంపేశారు. ఇక్కడ ఉద్దేశం ఏంటనేది దర్యాప్తులో తేలాలి. సాక్ష్యాధారాలు లేకుండా డెడ్ బాడీని బూడిద చేశారనే ఆరోపణ. ఇలా బహుశా దేశ చరిత్రలోనే ఎక్కడా జరిగి ఉండదనేది నా అభిప్రాయం. మన రాష్ట్రంలో చట్టబద్దమైన పాలన జరుగుతుందా లేక భీతావహ పాలన జరుగుతుందా అనే అనుమానం కలుగుతోంది.

రాష్ట్ర రాజధాని విజయవాడలో నడిబొడ్డున ఇంత దారుణమైన ఘటన జరిగితే 45 రోజుల వరకూ ఎవరూ మాట్లాడింది లేదు. సాయికష్ణను మార్కాపురం నుంచి తీసుకొచ్చాక మే 23న చనిపోతే, 24న దహనం చేశారనే సమాచారం ఉంది. ఇందులో వాస్తవం ఏమిటన్నది చెప్పాల్సింది పోలీసులే. కానీ, కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకూ అందరూ నోటికి ప్లాస్టర్ వేసుకున్నారు. మాకున్న సమాచారం మేరకు సాయికష్ణ ఘటనకు బాధ్యత వహించాల్సింది విజయవాడ పోలీసు కమిషనరే. ఓ వ్యక్తిని చంపి మొత్తం వ్యవస్థను నాశనం చేస్తున్నారు. ఇందులో వాస్తవాలు నిగ్గు తేలకపోతే వ్యవస్థలు ప్రమాదంలో పడతాయి. పోలీసులు నిజాయితీగా దర్యాప్తు చేస్తుంటే సీఐ నాగరాజును ఇప్పటివరకూ ఎందుకు అరెస్టు చేయలేదు, ఆయనేమీ విదేశాలకు వెళ్లిపోలేదు కదా. ఆయన్ను అరెస్టు చేసి విచారిస్తే పెద్ద పెద్ద వాళ్ల పేర్లు బయటికి వస్తాయని భయపడుతున్నారు. అసలు ఆయన్ను అరెస్టు చేయడానికి వీల్లేదంటూ కొందరు ఆందోళనలు చేస్తున్నారు. ఆయన నిజాయితీ పరుడు కాబట్టి తప్పు చేసినా ఫర్వాలేదు, అరెస్టు చేయొద్దంటున్నారు. అంటే ఇది పోలీసులు ఆడిస్తున్న డ్రామా అనే కదా. ఇది సమాజానికి ప్రమాదకర ఘటన. అతన్ని అరెస్టు చేయాల్సిందే, విచారించాల్సిందే. రాష్ట్రంలో రాజకీయ నాయకుల్ని, నేరస్తుల్ని ఎన్నోసార్లు అరెస్టు చేస్తున్నారు, కస్టడీలోకి తీసుకుంటున్నారు. నాగరాజును మాత్రం ఎందుకు అరెస్టు చేయరు, మీరే విచారిస్తున్నారు కాబట్టి పోలీసులకు చట్టాలు వర్తించవని అనుకుంటున్నారు.

## ఆలయాల ఆస్తుల రక్షణకు హైపవర్ కమిటీలు

-మొదటిపేజీ తరువాయి

మరియు 2027 ప్రతిష్టాత్మక గోదావరి పుష్కరాల రోడ్ మ్యాప్‌తో కూడిన సమగ్ర నివేదికను విడుదల చేశారు. రూ. 50 వేల కంటే తక్కువ ఆదాయం ఉన్న చిన్న ఆలయాల ధూపదీప నైవేద్యాల నిధులు రూ. 10,000 కు పెంచుతామన్న హామీ మేరకు.. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 6,137 ఆలయాల అర్చకుల బ్యాంక్ ఖాతాల్లో ప్రతి నెలా నేరుగా నగదు జమ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే, ఎంతో నియమ నిష్ఠలతో వేద, సంస్కత విద్యను అభ్యసించిన పండితుల గౌరవ వేతనాన్ని రూ. 10,000 నుండి ఏకంగా రూ. 15,000 కు పెంచామని, దీనివల్ల ప్రస్తుతం 188 మంది వేద పండితులకు తక్షణ లబ్ధి చేకూరుతోందని స్పష్టం చేశారు. వేద చదివిన యువతకు ఆలయాల్లో ఉపాధి కల్పించి, సనాతన సంప్రదాయాలను రెగ్యులరైజ్ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. దేవాలయాల భద్రతకు ఆస్తుల రక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి ఆనం తెలిపారు. రాష్ట్ర స్థాయిలో డీజీపీ, ల్యాండ్ అండ్ ఆర్డర్ ఐజీ, ఎండోమెంట్ కమిషనర్ నేతత్వంలో.. అలాగే జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, జిల్లా ఎస్పీ, ఎండోమెంట్ అధికారులతో కూడిన ప్రత్యేక సమన్వయ కమిటీలను నియమించామన్నారు. ఆలయాల రక్షణలో పోలీసు శాఖ నిరంతర పర్యవేక్షణ, రక్షణ ఉండేలా చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో దేవాదాయ శాఖ పరిధిలో 21,672 ఆలయాలు నోటిఫై అయి ఉన్నాయని, వీటికి సంబంధించి 4.48 లక్షల ఎకరాల భూములు ఆస్తులుగా ఉన్నాయని మంత్రి తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం రాజకీయ కక్షలతో సామాన్య రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ... వారి వంశపారంపర్య సొంత పట్టా భూములను సైతం అక్రమంగా 22--ఏ కింద దేవాదాయ రికార్డుల్లో చేర్చిందని మండిపడ్డారు. ఇవాళ రైతులు తమ పట్టాలు పట్టుకుని వస్తున్నారని, మావి కాని భూములను పరిశీలించి, జిల్లా రెన్యూ అధికారుల నివేదిక ఆధారంగా కమిషనర్ స్థాయిలో విచారణ జరిపి, బాధితులకు ఎన్‌ఓసీలు ఇచ్చి రికార్డుల్లో పేర్లు మార్చేందుకు ఈ ప్రభుత్వం చట్టబద్ధమైన ఏర్పాట్లు చేసిందని రైతులకు మంత్రి భరోసా ఇచ్చారు. గత వైసిపి పాలనలో బ్రాహ్మణ కార్పొరేషన్‌ను దేవాదాయ శాఖ నుంచి విడదీసి, బీసీ ఎకనామిక్ కార్పొరేషన్‌లో కలపడం అనే ఘోర తప్పిదాన్ని కూటమి ప్రభుత్వం సరిదిద్దిందని మంత్రి ఆనం తెలిపారు. సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి హరి జవహర్ లాల్, కమిషనర్ రామచంద్ర మోహన్, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రామప్రసాద్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## లక్నో అగ్నిప్రమాదంలో 14 మంది మృతి

ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో సోమవారం ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అలీగంజ్‌లోని పురానియా ప్రాంతంలో ఉన్న ఓ మూడు అంతస్తుల భవనంలోని కోచింగ్ సెంటర్‌లో చెలరేగిన మంటల కారణంగా 14 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్‌ఆర్‌ఎఫ్) నుంచి రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున పరిహారం ప్రకటించారు. వివరాల్లోకి వెళితే, పురానియాలోని ఓ వాణిజ్య భవనంలో నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్‌లో సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే దట్టమైన పొగ భవనం మొత్తాన్ని చుట్టుముట్టడంతో విద్యార్థులు, సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రాణాలు కాపాడుకునేందుకు కొందరు భవనం పై అంతస్తుల నుంచి కిందికి దూకడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ దుర్ఘటనలో మరణించిన వారంతా 20 నుంచి 24 ఏళ్లలోపు వయసు వారేనని అధికారులు తెలిపారు. ఈ ప్రమాద వార్త తెలియగానే ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మరోవైపు, అలీగఢ్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తన పర్యటనను అర్థాంతరంగా రద్దు చేసుకుని లక్నోకు తిరిగి వచ్చారు. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆయన, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, ఇతర బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. భవనం గోడలను పగలగొట్టి లోపల చిక్కుకున్న వారిని రక్షించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, దర్యాప్తు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు.

## భారత్‌లో డేటా సెంటర్ల విప్లవం..

## ఏఐతో భారీ డిమాండ్!

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ వినియోగం గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో, ఆసియాలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న డేటా సెంటర్ మార్కెట్‌గా భారత్ అవతరిస్తోందని ప్రముఖ అంతర్జాతీయ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ గోల్డ్‌మన్ సాక్స్ తన తాజా నివేదికలో వెల్లడించింది. దేశంలోని యువ జనాభా, అపారమైన

# ఆపదలో ఉన్న కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటున్న మంత్రి సుభాష్

**– పేదరికం వైద్యానికి అడ్డంకి కాకూడదు.. ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం–మంత్రి సుభాష్**





**అంకుశం న్యూస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జూన్ 22:** ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న పలువురు నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మరోసారి తన మానవత్వాన్ని చాటుతూ రూ.45 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ వారి సమస్యలను తెలుసుకుని తక్షణ సహాయం అందించారు. వివరాల్లోకి వెళితే, కాజులూరు మండలం మంజేరు గ్రామానికి చెందిన యాదగిరి చిరంజీవి భర్త గుండెపోటుతో మృతిచెందడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న మంత్రి సుభాష్ స్పందించి ఆ కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందించి ధైర్యం చెప్పారు. అలాగే రామచంద్రపురానికి చెందిన ఆటో డ్రైవర్ వంశీ ఆర్థిక సమస్యల కారణంగా తన పిల్లల చదువులు కొనసాగించలేని పరిస్థితిని ఎదుర్కొంటుండగా, వారి విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే కొత్తూరు టిడ్కో కాలనీకి చెందిన శివంగల కామాక్షి ఊపిరితిత్తులు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతూ చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మంత్రి వెంటనే స్పందించారు. తక్షణ సాయంగా రూ.10 వేల ఆర్థిక సహాయం అందించడంతో పాటు మెరుగైన వైద్యం కోసం మంగళగిరికి తరలించేందుకు తన సొంత ఖర్చులతో అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారి వద్దకు వెళ్లి సహాయం చేయడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని అన్నారు. పేదరికం కారణంగా ఎవరూ వైద్యం చేయించుకోలేని పరిస్థితి రాకూడదని, నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి వైద్యం అందేలా మూడు కంటైనర్ ఆసుపత్రులు , ఒక సంచార వైద్యశాల ఏర్పాటు చేశామని అక్కడ వైద్య సేవలు పొందాలని కోరారు. తాను అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతున్న మంత్రి సుభాష్ నిరంతరం ఆర్థిక సహాయాలు, వైద్య సహకారం, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడుతూ అనేక కుటుంబాలకు భరోసాగా నిలుస్తున్నారని స్థానిక ప్రజలు పేర్కొన్నారు. మంత్రి మానవతా దృక్పథం, సేవా కార్యక్రమాల పట్ల రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# యోగాంధ్ర రాష్ట్ర స్థాయి విజేతలకు అభినందనలు

**– : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**





**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 22 :** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర--2026 కార్యక్రమంలో అనంతపురం జిల్లా క్రీడాకారులు విశిష్ట ప్రతిభ కనబరిచారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన యోగాంధ్ర విజేతలు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ గారిని కలువగా.. యోగాంధ్ర విజేతలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

ఈనెల 15, 16, 17 తేదీలలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలలో ప్రథమ స్థానాలు సాధించిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. అనంతరం జూన్ 18, 19 తేదీలలో విజయవాడ సమీపంలోని గుంటుపల్లి డాన్ బాస్కో ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగాంధ్ర పోటీలలో అనంతపురం జిల్లా నుంచి 18 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. వారిలో ఆరుగురు విజేతలుగా నిలిచి జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటారు.

**విజేతల వివరాలు :**

- జూనియర్ విభాగం :
- ఫోటోగ్రఫీ పోటీలు -- వరుణవి : ప్రథమ స్థానం
- స్లోగన్ పోటీలు -- గోపాలం గిరిధర్ : ద్వితీయ స్థానం

యంగ్ విభాగం

- క్విజ్ పోటీలు -- డాక్టర్ సృజన : ప్రథమ స్థానం
- స్లోగన్ పోటీలు -- భావన రసజ్ఞ : తృతీయ స్థానం

**సీనియర్ విభాగం :**

- సోలో యోగాసన పోటీలు -- ఎం. చలపతి : తృతీయ స్థానం
- యోగా పాటల పోటీలు -- ఎ. లక్ష్మీనారాయణ : తృతీయ స్థానంవిజేతలలో భావన రసజ్ఞ మరియు ఎం.చలపతి గత సంవత్సరం యోగాంధ్ర--2025 పోటీలలో కూడా పాల్గొని ప్రతిభ కనబరిచారు. ముఖ్యంగా ఎం.చలపతి 2025 సంవత్సరంలో విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి సమక్షంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన కార్యక్రమంలో యోగా ప్రోటోకాల్ ప్రదర్శనలో పాల్గొనడం విశేషం. వృత్తిరీత్యా పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.చలపతి యోగా రంగంలోనూ విశేష సేవలందిస్తూ, పోలీస్ శాఖ నిర్వహించే వివిధ యోగా పోటీలలో పాల్గొని ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు.
- జిల్లా స్థాయి పోటీలను విజయవంతంగా నిర్వహించి, ప్రతిభావంతులైన పోటీదారులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసి విజయవాడకు తీసుకెళ్లి, వారు బహుమతులు సాధించేలా ప్రోత్సహించినందుకు యోగాంధ్ర అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ జి.రామకృష్ణారెడ్డిని, యోగాంధ్ర పోటీల ఇన్‌చార్జ్ మరియు ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామ్ కుమార్ ని, ఆయుష్ విభాగానికి చెందిన యోగా మాస్టర్ కృష్ణవేణిని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన ఈ విజేతలకు జూన్ 21న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన కార్యక్రమంలో ప్రత్యేక స్థానం కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ప్రముఖ యోగ గురువు శ్రీ రాందేవ్ బాబా మరియు మంత్రుల సమక్షంలో నిర్వహించిన యోగా ప్రోటోకాల్ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించగా, మంత్రులు స్వయంగా విజేతలను అభినందించి మోమెంటో సర్టిఫికెట్ లను అందించి వారి ప్రతిభను కొనియాడారు.
- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యోగాంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలోని యోగ సాధకులు రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటడం ఎంతో గర్వకారణమని, భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలలో కూడా రాణించి అనంతపురం జిల్లా ఖ్యాతిని మరింత పెంచాలని ఆకాంక్షించారు.

## ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**



**అంకుశం న్యూస్ పుట్టపర్తి, జూన్ 22:** పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా త్వరితగతిన నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు... ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ డిఆర్వో కొండయ్య ,ఎస్‌డిసి విజయ కుమారి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 387 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.

# వికలాంగ బాలికకు అండగా నిలిచిన జిల్లా యంత్రాంగం

**– అర్జీ ఇచ్చిన వారం రోజుల్లోనే ఇంటి పట్టా అందజేసిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్**





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, జూన్ 22:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) ద్వారా అందిన అర్జీలపై శ్రీ సత్యసాయి జిల్లా యంత్రాంగం అత్యంత వేగంగా స్పందిస్తూ బాధితులకు తక్షణ న్యాయం చేకూరుస్తోంది. ఇందులో భాగంగా, కొత్తచెరువు మండలం కొత్తచెరువు గ్రామానికి చెందిన ఒక దివ్యాంగ బాలిక కుటుంబానికి అర్జీ పెట్టుకున్న కేవలం వారం రోజుల్లోనే ఇంటి పట్టాను మంజూరు చేసి, జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ గారు మానవత్వాన్ని చాటుకున్నారు. కొత్తచెరువు గ్రామానికి చెందిన వి.సాయి లీల, బి.మంజునాథ్ దంపతుల కుమార్తె వి.శిరీష (10) పూర్తిగా అంగవైకల్యంతో బాధపడుతోంది. ఈ క్రమంలో ఈనెల 15.06.2026న పుట్టపర్తి కలెక్టరేట్‌లో జరిగిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' లో బాలిక తల్లిదండ్రులు తమ కుమార్తెకు అంగవైకల్య పింఛను మంజూరు చేయాలని గౌరవ జిల్లా కలెక్టర్ గారికి అర్జీ సమర్పించారు.

ఆ సమయంలో సదరు కుటుంబ పరిస్థితిని, వారికి నిలవడానికి సొంత ఇంటి స్థలం కూడా లేదనే విషయాన్ని కలెక్టర్ గారు గమనించారు. బాలిక పరిస్థితిపై తీవ్రంగా చలించిన జిల్లా కలెక్టర్ గారు, పింఛనుతో పాటు ఆ కుటుంబానికి వెంటనే ఇంటి పట్టాను కూడా మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ గారి ఆదేశాల మేరకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. అర్జీ దరఖాస్తు చేసుకున్న వారం రోజుల్లోనే అన్ని ప్రక్రియలు పూర్తి చేసి, ఈరోజు (22.06.2026) పుట్టపర్తి కలెక్టరేట్‌లో గౌరవనీయులు జిల్లా కలెక్టర్ గారు మరియు జాయింట్ కలెక్టర్ గారి చేతుల మీదుగా వి.శిరీష తల్లిదండ్రులకు ఇంటి పట్టాను పంపిణీ చేశారు.

తమ సమస్యపై తక్షణమే స్పందించి, వారం రోజుల్లోనే ఇంటి పట్టా అందజేసినందుకు బాలిక తల్లిదండ్రులు గౌరవ జిల్లా కలెక్టర్ గారికి, జాయింట్ కలెక్టర్ గారికి మరియు జిల్లా యంత్రాంగానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనాధ ఆశ్రమం లో అన్నదానం



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 22:** ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో శ్రీ మతి కె. నాగమణి జగదేక దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్బంగా అన్నదానం చేసారు. ఈ కార్యక్రమం లో జగదేక కుటుంబ సభ్యులు శ్రీమతి సుప్రియ గిరీష్ బాబు, జీవన్ కుమార్ తదితరులు పాల్గొని ఈ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. దాతల సహకారం తో ఈ అన్నదానం చేశామని ఆశ్రమం ఫౌండర్ సీనియర్ జర్నలిస్ట్ ఎల్. పి. చంద్ర తెలిపారు

## భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశాం ఈవో ,చైర్మన్ నాగార్జున



**నార్పల అంకుశం న్యూస్ జూన్ 22:** గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులందరూ సౌకర్యాలు అన్ని ఏర్పాటు చేశామని దేవాదాయ శాఖ అధికారిని సాకేతపురం శోభ గూగూడు కుల్లాయి స్వామి కమిటీ చైర్మన్ నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం మూడు నుంచి నాలుగు లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఎక్కువగా స్వామిని భక్తులు దర్శించుకోనున్నారన్నారు.స్వామిని దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూ లను ఏర్పాటు చేశామన్నారు. మౌలిక సదుపాయాలన్నీ అందుబాటులో ఉన్నాయన్నారు. భక్తులు పెరిగేకొద్దీ పోలీసులను పెంచామన్నారు. రాత్రి సమయాల్లో భక్తులు తమ విలువైన సామాన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. దేవాదాయ శాఖ అధికారులు నిరంతరం భక్తుల కోసం కృషి చేస్తున్నారన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం కూడా జరుగుతుందన్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ప్రతి దినం భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు పెరుగుతున్నారన్నారు. కర్ణాటక ఆంధ్ర తెలంగాణ తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా స్వామిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు.



## ఇంటింటా ఓటర్ అవగాహన కార్యక్రమం



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 22:** వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో 21 వ వార్డు ఇంచార్జ్ 206 బూత్లో కత్తే పెద్దన్న ఆధ్వర్యంలో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటా ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు కాపాడుకోవాలని అర్హతకల ఓటర్ తమ ఇంటి వద్దకు బి ఎల్ ఓ వస్తే వారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో బి ఎల్ ఓ ఫల్గుణ, తదితరులు పాల్గొన్నారు.858 సర్వే లో 506 మంది ఓటర్లకు ఇ ఎఫ్ డిస్ట్రిబ్యూట్ చేశారు

## సర్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ ఉధారత



**.వైఎస్ఆర్ కడప జిల్లా, పోరుమామిళ్ల, జూన్ 22(అంకుశం ప్రతిక ):** చాలా కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పోరుమామిళ్ల పట్టణం, రజక వీధికి చెందిన ఎలక్ట్రీషియన్ ఆలమూరి సుధాకర్ కు పోరుమామిళ్ల మండల సర్ ఎలక్ట్రికల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మానవతా దృక్పధంతో తమ వంతు సహాయంగా 5500/- రూపాయలు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన చెక్కును సోమవారం సుధాకర్ స్వగృహంలో అందచేశారు. కష్టాల్లో వున్న తోటి కార్మికుడికి ఆర్థిక సహాయం అందించిన అసోసియేషన్ సభ్యులను పలువురు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నారాయణ, గౌరవ సలహాదారు వెంకటరెడ్డి, సంఘం అధ్యక్షులు గాజులపల్లి సూర్యకుమార్, ప్రధాన కార్యదర్శి మహబూబ్ వలి, కోశాధికారి మస్తాన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించేందుకే రైతన్న మీకోసం

**– మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య**



**అంకుశం న్యూస్ విడపనకల్ జూన్ 22 :** రైతులు సమస్యలు పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమం చేపట్టిందని విడపనకల్లు మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య పేర్కొన్నారు.రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని రైతు సేవ కేంద్రాల్లో ప్రతి ఇంటింటికి వెళ్లి రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలులో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే నివృత్తి చేసే విదంగా కృషి చేస్తామన్నారు.వ్యవసాయ వాతావరణ పరిస్థితులపై ముఖ్యంగా ఎల్నినో ప్రభావం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణంకు అనుగుణంగా కంది, మొక్కజొన్న,ఆముదము,పెసర వంటి పంటలు వేసుకోవాలని సూచించారు.. ముఖ్యంగా రసానికరువులు యూరియా,డిఏపిలను ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులు గత సంవత్సరం వేసిన పంటలు ఆధారంగా ఆధార్ నెంబర్ తో మొబైల్ ఓటిపి ద్వారా మాత్రమే విక్రయించడం జరుగుతుందన్నారు.మండలంలో 334 టన్నుల యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎలాంటి ఆందోళన చెందల్సిన అవసరం లేదన్నారు. ఎమ్మార్పీ రేట్లకే యూరియా అమ్మాలని ఎక్కడైనా డీలర్స్ అధిక ధరలకు అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులకు అధిక ధరలకు యూరియా అమ్మినట్లయితే మండల వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ రామన్న,రైతు కేంద్రం సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపి కార్యకర్త నారాయణ పార్థివ దేహానికి నివాళు లు అర్పించిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్



**అంకుశం న్యూస్,శ్రీ సత్యసాయి జిల్లా,కదిరి,జూన్:22:** కదిరి పట్టణం 34 వ వార్డు పిలవంక కాలనీ కి చెందిన టీడీపీ కార్యకర్త మృతి చెందిన విషయం తెలియడంతో వారి ఇంటి వద్దకి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ఆర్టీసీని ప్రభుత్వంలోకి విలీనం చేశారు

- వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి
- కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన

**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 22:** ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసే ఆలోచనలు మానుకో చంద్రబాబు అంటూ అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి హితవుపలికారు. ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ విభాగం జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి వైయస్సార్ సీపీ శ్రేణులతో కలిసి అనంతపురము లోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి మాట్లాడుతూ..గత వైయస్సార్ సీపీ ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఆర్టీసీని ప్రభుత్వం లోకి విలీనం చేసి యాభై ఆరు వేల మంది ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులను చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుందని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అయిన సూపర్ సిక్స్ తో పాటు ఏ ఒక్క హామీలు కూడా అమలు చేయకపోగా ఆర్టీసీ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రయత్నాలు, ఆలోచి దుర్మార్గపు ప్రయత్నాలను విరమించుకోవలన్నారు. వైయస్సార్ సీపీ బీసీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ





రమేష్ గౌడ్ మాట్లాడుతూ... పేదలకు,సామాన్యులకు అండగా, రాష్ట్ర రవాణా వ్యవస్థ కు వెన్నెముకలా ఉంటున్న ఆర్టీసీ ను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు తెరవెనుక తీవ్రమైన ప్రయత్నాలు జపుగుతున్నాయన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు లాభ నష్టాల లెక్కలు వేసుకోకుండా ఆర్టీసీను ప్రభుత్వం లో విలీనం చేసి వేలాది మంది కార్మికుల పక్షాన నిలబడ్డారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక ప్రభుత్వ వ్యవస్థలను ప్రైవేటీకరణ చేస్తూ, ప్రభుత్వ ఆస్తులను తన బినామిలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఆర్టీసీని ప్రైవేటీకరణ చేస్తే కేవలం ఆర్టీసీ కార్మికులే కాకుండా అన్ని వర్గాల ప్రజలు నష్టపోతారన్నారు. ప్రైవేటీకరణను విరమించకపోతే వైయస్సార్ సీపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని చెప్పారు. వైయస్సార్ సీపీ నగర అధ్యక్షులు చింత సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాన్ని అమ్మే ప్రయత్నం చేస్తారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసి మూడు లక్షల యాభైవేల మంది కార్మికులను రోడ్డున పడేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పల్లెలకు, పట్టణాలకు మధ్య అనుసంధానంగా పట్టుకొమ్మల్లా ఉన్న ఆర్టీసిని నష్టాల్లో ఉన్నట్టు సాకు చూపుతూ ప్రైవేటీకరణ చేయడానికి చూస్తున్నారన్నారు. ప్రజకు అన్యాయం జరిగితే ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ ఎక్కడున్నారన్నారు. కార్యక్రమంలో వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్రపాడు హుసేన్ పీర, ట్రెడ్ యూనియన్ నగర అధ్యక్షులు మార్కెట్ ఖాజా, బూత్ కమిటీ విభాగం జిల్లా అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్, నాయకులు సంపంగి రామాంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, నాగార్జున రెడ్డి, గజ్జల నాగేష్, నిజాం, ప్రకాష్, సాకే చిరంజీవి, రాజశేఖర్ రెడ్డి, కుల్లాయప్ప, సతీష్, అనిల్ గౌడ్, మహమ్మద్ హుసేన్, వెంకటేష్, శ్రీనివాస్ నాయక్, రామంజి, సంగమేష్, శ్రీనివాసులు, వెంకటరెడ్డి, రవి కుమార్, సాకే రామాంజనేయులు, మన్సూర్, మణికంఠ, తేజ, ఆటో వెంకీ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

# చట్ట పరిధిలో పరిష్కారానికి కృషి చేయాలి

- సాంకేతికత వినియోగం... »AI ప్రజావాణి' ద్వారా 10 అర్జీల తయారీ.
- అనంత జిల్లా ఎస్పీ పి జగదీష్

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూన్ 22** :అనంతపురం జిల్లా పోలీస్ శాఖ నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే పిటిషన్లు చట్టపరిధిలో పరిష్కారం చూపాలని ప్రజలకు మంచి చేసి పోలీస్ ప్రతిష్ట పెంచాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారుఅనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లోజిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ శాఖ సాంకేతికతను విరివిగా వినియోగిస్తోంది. ప్రజా సమస్యల పరిష్కార వేదికైన 'పోలీస్ PGRS లో బాధితులకు మరింత సులభంగా, పారదర్శకంగా సేవలు అందించేందుకు వీలుగా సరికొత్త »AI ప్రజావాణి' విధానాన్ని అమలు పరిచారు. ఈక్రమంలో స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ూ+=ూ కార్యక్రమంలో లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ లి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఇవాళ జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి మొత్తం 126 పిటిషన్లను ఎస్పీ గారు స్వీకరించి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు తక్షణ పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ూ× ప్రజావాణి' ద్వారా 10 పిటిషన్లు సిద్ధం**

- ఈరోజు ూ+=ూ కార్యక్రమ ప్రత్యేకత ఏంటంటే.. తమ





సమస్యలను లిఖితపూర్వకంగా రాయలేని అర్జీదారుల కోసం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన ూ× ప్రజావాణి' అద్భుతమైన ఫలితాలను ఇచ్చింది. ఈ సరికొత్త ూ× వ్యవస్థ ద్వారా కేవలం మాటల రూపంలో సేకరించిన వివరాలతో 10 పిటిషన్లను చట్టబద్ధమైన ఫార్మాట్‌లో సిద్ధం చేశారు. ఇలా డిజిటల్‌గా త్వరితగతిన తయారైన 10 అర్జీలను బాధితులు నేరుగా ఎస్పీ గారికి సమర్పించగా, ఆయన వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి తక్షణ పరిష్కారానికి మార్గం సుగమం చేశారు.

ూ× ప్రజావాణి' - పనితీరు :

?సులభంగా అర్జీల రూపకల్పన: ూ+=ూ కు వచ్చిన బాధితులు చదువుకోని వారైనా లేదా తమ సమస్యను లిఖితపూర్వకంగా రాయలేకపోయినా.. ూ× ప్రజావాణి' వ్యవస్థ వారి మాటలను (ఎశీఱఎవ్ శీ ుఎఞ్) స్వీకరించి, అత్యంత ఖచ్చితమైన చట్టపరమైన అర్జీగా రూపొందించింది.

జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ

"ప్రజలకు పోలీస్ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా చేరువ చేయడమే మా లక్ష్యం. ఈరోజు ూ+=ూ లో 126 పిటిషన్లను స్వీకరించి బాధితులతో నేరుగా మాట్లాడటం జరిగింది. ముఖ్యంగా మనం ప్రవేశపెట్టిన ూ× ప్రజావాణి' ద్వారా పిటీషన్స్ రైటర్ల ప్రమేయం లేకుండా 10 పిటిషన్లు అత్యంత సులభంగా తయారై మా వద్దకు రావడం సంతోషకరం. ఈ సాంకేతికత భవిష్యత్తులో బాధితులకు మరిన్ని వేగవంతమైన సేవలు అందించేందుకు ఎంతగానో దోహదపడుతుంది."

పాల్గొన్న అధికారులులి : ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.నాగభూషణం (పరిపాలన), ఎస్. మహబూబ్ బాషా, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు

# కదిరి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి వినియోగం ,ఇతర నేర స్వభావం గల వ్యక్తులపై బైండ్ ఓవర్ చర్యలు.

**అంకుశం న్యూస్,శ్రీ సత్యసాయి జిల్లా,జూన్:22:** కదిరి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం గంజాయి వినియోగం,ఇతర నేర స్వభావం కలిగిన మొత్తం 9 మంది వ్యక్తులపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేశామని పట్టణ సీఐ తెలియజేశారు.వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి:1.కలైకం మహమ్మద్ జుబేర్, వయస్సు 27 సంవత్సరాలు,తండ్రి కె. మహబూబ్ బాషా, నాగరాజ్ స్ట్రీట్,కదిరి.2.ఎం. నవీద్, వయస్సు 19 సంవత్సరాలు,తండ్రి అథర్ అలీ, వలిసాబ్ రోడ్, కదిరి.3. ఎస్. భరద్వాజ్,వయస్సు 19 సంవత్సరాలు, తండ్రి ఎస్. ప్రభాకర్, కురకుల స్ట్రీట్, కదిరి. 4. సాకే పవన్ కుమార్,వయస్సు 34 సంవత్సరాలు, తండ్రి ఎస్. నాగప్ప,ఎన్‌జీఓ కాలనీ,కదిరి.5.ఈ. శ్రీకాంత్, వయస్సు 19 సంవత్సరాలు, తండ్రి ఈ.రమేష్, యర్రగుంటపల్లి క్వార్టర్స్, కదిరి. 6. పి. పవన్ కుమార్, వయస్సు 25 సంవత్సరాలు, తండ్రి రమణ, ఎన్‌జీఓ కాలనీ, కదిరి.7. వి. బాలు, వయస్సు 23 సంవత్సరాలు, తండ్రి వి. శ్రీనివాసులు, ఎన్‌జీఓ కాలనీ, కదిరి.8. ఎం. చరణ్ తేజ్, వయస్సు 19 సంవత్సరాలు, తండ్రి నాగభూషణం, ఎన్‌జీఓ



కాలనీ, కదిరి.9. షేక్ అఫ్నాన్, వయస్సు 21 సంవత్సరాలు, తండ్రి షేక్ రఫీ, వలిసాబ్ రోడ్, కదిరి. అంతేకాకుండా ఈ నెల మొదటి తేదీ నుండి ఇప్పటి వరకు వివిధ రకాల నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నట్లు గుర్తించిన సుమారు 50 మంది వ్యక్తులపై బైండ్ ఓవర్ చర్యలు చేపట్టడం జరిగిందని జూన్ నెలకు సంబంధించిన బైండ్ ఓవర్ వివరాలు:భూ వివాదాలకు సంబంధించినవి -- 08 చిన్నపాటి గొడవలకు సంబంధించినవి -- 08 సోషల్ మీడియాకు సంబంధించినవి -- 07 ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలకు సంబంధించినవి -- 07 అనుమానిత వ్యక్తులు -- 04 గంజాయి వినియోగదారులు -- 12 న్యూసెన్స్ కేసులు -- 02 పైన పేర్కొన్న వారందరినీ గౌరవ తహసీల్దార్,కదిరి వారి ఎదుట హాజరుపరచి, ఒక సంవత్సరం పాటు సత్ప్రవర్తనతో ఉండేందుకు ఒక్కొక్కరి నుండి రూ.5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) విలువైన బాండ్లు తీసుకోవడం జరిగిందని సీఐ తెలియజేశారు.భవిష్యత్తులో ఈ ఒక సంవత్సరం కాలవ్యవధిలో వారు ఏదైనా నేరానికి పాల్పడి కేసులు నమోదైన పక్షంలో, పోలీసులు సంబంధిత నివేదికను గౌరవ తహసీల్దార్ గారికి పంపగా, వారి నుండి రూ.5,00,000/- బాండ్ మొత్తాన్ని వసూలు చేయడంతో పాటు ఒక నెల జైలు శిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరించడం జరిగింది.అంతేకాకుండా, బైండ్ ఓవర్ చేయబడిన వారందరిపై కదిరి టౌన్ పోలీసులు నిరంతర నిఘా కొనసాగించనున్నట్లు తెలియజేశారు.

# విద్యార్థులకు మాదక ద్రవ్యాల నివారణ అవగాహన కార్యక్రమం

**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 22:** మారక ద్రవ్యాల నివారణ చర్యలో భాగంగా ధర్మవరం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ చంద్రమణి ధర్మవరం సాయి కృప జూనియర్ కళాశాల యందు విద్యార్థులకు డ్రగ్స్ నివారణ సూచనలు తెలుపుతూ డ్రగ్స్ ఉపయోగిస్తే విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్ అంధకారం అవుతుంది, డ్రగ్స్ వద్దు బ్రో, భవిష్యత్తు ముద్దు అని తెలియజేసినారు,చీఙూా చట్టం, శిక్షలు, జరిమానాలు, గురించి, తెలియజేసినారు. అదే విధంగా డ్రగ్స్ వాడినట్లు రుజువు అయితే విదేశాలకు వెళ్లే వారి పాస్ పోర్ట్ ను రద్దు చేస్తారు. ఉద్యోగావకాశాలు కోల్పోతారు.అదేవిధంగా విద్యార్థులపై ఒక్కసారి ఇలాంటి మాదక ద్రవ్యాల విషయంలో ఎఫ్ఐఆర్ నమోదు అయితే మీ యొక్క భవిష్యత్తును మీరే సర్వ నాశనం చేసుకున్న వారు అవుతారు. కావున దయచేసి విద్యార్థులు ఎటువంటి చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా ఉండాలి. మరియు మీ చుట్టూ పరిసర ప్రాంతంలో డ్రగ్స్ కి సంబంధించి ఏమైనా సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు డైల్ చేయండి అని చెప్పినారు . అలాగే రెహబిలిటేషన్ ప్రోగ్రామ్స్ గురించి తెలపడం జరిగింది.ఈ ప్రోగ్రాం లో కళాశాల కరెస్పాండంట్ భగవంత్ రెడ్డి మరియు ధర్మవరం ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## కార్యకర్త మృతికి నివాళులు అర్పించిన తనకల్లు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి

**అంకుశం న్యూస్,శ్రీ సత్యసాయి,కదిరి నియోజకవర్గం ,జూన్:22:** తనకల్లు మండలం ఉస్తినిపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త చిన్న రెడ్డప్ప అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరితో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు, సత్యసాయి జిల్లా, పబ్లిసిటీ వింగ్ సెక్రటరీ మండ్లిపల్లి మాధవరెడ్డి,ఇందుకూరి విశ్వనాథ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రమణ,సూర్య నారాయణ,నాగ భూషణ, సుబ్రమణ్యం తదితరులు నివాళులు అర్పించారు.



## రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 10,700 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలి

- కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ తో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు అందజేయాలి
- ఉరవకొండ పట్టణంలో భిక్షాటన చేస్తూ వినూత్న రీతిలో నిరసన




**అంకుశం న్యూస్ ఉరవకొండ జూన్ 22 :** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు,స్కాలర్షిప్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఉరవకొండలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతురాయడు, కుల్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అధికారంలోకి వస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేస్తామన్న హామీని నీరుగార్చారన్నారు.అకాడమీ క్లియర్ మొదటి లోనే కళాశాలల ఖాతాలలో జమ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ,ఇంజనీరింగ్, పీజీ చదువుకున్న విద్యార్థులకు దాదాపు పదివేల 700 కోట్ల బకాయిలు పెండింగ్లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు.ప్రతి అసెంబ్లీ సమావేశాలలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదలు చేస్తామని ప్రకటిస్తున్నారు కానీ విద్యార్థుల ఖాతాలలో అవి జమ కాకుండా కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమయ్యాయని పేర్కొన్నారు.రాష్ట్రంలో విద్యార్థుల ఫీజుల బకాయిలు 10,700 కోట్లు చెల్లించాలి..గత, ప్రస్తుత విద్యా సంవత్సరాలకి కలిపి మొత్తం 9 క్వార్టర్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు 6,300 కోట్లు విడుదల చేయాలి.గత రెండేళ్ల నుండి 2,200 కోట్ల రూపాయిలు స్కాలర్ షిప్ బకాయిలు చెల్లించలేదు..2026-27 బడ్జెట్ లో ఫీజుల పథకానికి 2,766 కోట్లు మాత్రమే కేటాయించారు. ప్రతీ ఏడాది ఫీజుల పథకానికి 3,900 కోట్లు కేటాయించాలి.వసతి దీవెన పథకం ద్వారా జగన్ హయాంలో ఐటీఐ విద్యార్థులకి 10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకి 15 వేలు, ఇంజినీరింగ్, మెడిసిన్, డిగ్రీ విద్యార్థులకు 20 వేలు చెల్లించారు.బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ లో 1200 కోట్లు కేటాయించి కేవలం 600 కోట్లు మాత్రమే విడుదల చేసిన కూటమి సర్కారు. రాష్ట్రంలో 11 లక్షల మంది ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, మెడిసిన్ విద్యార్థుల్ని ఫీజుల పథకానికి దూరం చేస్తున్న కూటమి సర్కార్ పై మండిపడ్డారు.తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న అమ్మబడి,ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు,జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసింహ యాదవ్,వెంకట్ నాయక్,మంజునాథ్,చందు,నాయకులు రాజు, రాజేష్,హరికృష్ణ,కరుణాకర్ ,మన్సూర్, సిద్ధిక్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలి

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



**అంకుశం న్యూస్అనంతపురం, జూన్ 22 :** - అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జునరెడ్డి, కిరణ్మయి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 751 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వస్తున్న అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలని ఆదేశించారు. అర్జీలను ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ పెండింగ్ లేకుండా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి సత్వరమే పరిష్కారం చూపించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం చూపించరాదన్నారు. గడువులోపు అర్జీలను పరిష్కరించడం అత్యంత ముఖ్యమైనదని, గడువు తీరిన అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదని, వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ కు సంబంధించి ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో పాజిటివిటి శాతంలో మరింత పురోగతి వచ్చేలా చూడాలని, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ క్షేత్రస్థాయిలో రెండు, మూడు ప్రాంతాల్లో పర్యటించి విద్యుత్ సరఫరాపై తనిఖీలు చేయాలన్నారు. పెన్నా పరిధిలో ఉన్న ఇసుక రీచ్ లను అందుబాటులోకి తీసుకురావాలని డిడి మైన్స్ ని ఆదేశించారు. ఇసుక అందుబాటులో ఉంచడంపై మానిటర్ చేయాలన్నారు. పోలీస్ శాఖ పరిధిలో అందించే సేవలలో కూడా మరింత పురోగతికి తీసుకురావాలన్నారు. ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ లో పురోగతి కనిపించాలని, తక్కువ పనితీరు ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.. ఆయా శాఖల అధికారులు ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ పై పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, డ్వామా పిడి సలీమ్ భాష, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, మైన్స్ డిడి ఆదినారాయణ, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డిటిసి వీర్రాజు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, డిఆర్డీఏ పిడి శైలజ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, హౌసింగ్ పిడి శైలజ, డిఎంహెచ్ఓ ఈబి.దేవి, డిసిఓ అరుణకుమారి, మెప్మా పిడి విశ్వజ్యోతి, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, సెక్షన్ సూపరింటెండెంట్లు వసంతలత, యుగేశ్వరిదేవి, రియజుద్దీన్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.